# గలగలా గోదావరి

శైలకుమ్

## కరణంగారి బి.ఏ. అల్లుడు

చలమయ్యగారూ. వీరయ్యగారూ అరుగు మీద కూర్చుని దంతధావనం చేసుకుంటున్నారు. వీరయ్యగారు. చలమయ్యగారు చిన్నప్పట్నుంచీ స్నేహితులు. తరుచు చలమయ్యగారింటికి వస్తూవుండటం వీరయ్యగారికి పరిపాటి. వచ్చినప్పుడు ఒకటి రెండు రోజులుండి; చిన్నప్పటి సంగతులు, కాంగ్రెసు ఉద్యమం, గాంధీ ఉపన్యాసాల గురించి ముచ్చటించుకోవడం మామూలు. అప్పటికింకా మనకి స్వతంత్రం రాలేదు.

విలక్షణంగా ఎవరైనా ప్రవర్తిస్తే, వాళ్ళని ఒక ఆట పట్టించడం వీరయ్యగారికి సరదా. "ఎందుకురా రభస. వదిలెయ్"అని అనడం చలమయ్యగారికి రివాజు.

అయ్యా, అలా చిన్ననాటి ముచ్చట్లు స్మరించుకుంటూ; మధ్య మధ్య ఛలోక్తులు విసుర్తూ వీరయ్యగారు, గుంభనంగా నవ్వుకుంటూ చలమయ్యగారు దంత ధావనాన్ని కానిస్తున్నారు.

నవ్వుతూ మాట్లాడుతున్న వీరయ్యగారు, నిశ్శబ్దం అయిపోవడంతో తలకాయెత్తిన చలమయ్యగారు-అబ్బురంగా చూస్తున్న వీరయ్యగారిని. వీధిలో నడిచొస్తున్న అబ్బుర హేతువునీ చూసి-ముసి ముసిగా నవ్వుకున్నారు. అంతేకాని మాట్లాడలేదు.

వీధిలో. అయిదడుగుల ఎనిమిదంగుళాల శాల్తీ నడిచొస్తోంది. ఆ శాల్తీ బూటు తొడుక్కుని వుంది. బూటుక్కీ పంట్లాముకీ మధ్య నుంచి వులెన్ మేజోళ్ళు తొంగి చూస్తున్నాయి. కొంచెం పైకి ,వెళ్తే, పంట్లాముని నడుముకి బిగించి పట్టిన తోలువటకా, లోపలికి కుక్కబడ్డ తెల్ల చొక్కా, ఆ తెల్ల చొక్కా చుట్టూ పంట్లాము రంగులోనే వున్న కోటు, మెడని నొక్కి పట్టిన నెక్ టై, ఆ పైన చొక్కా కాలర్‌లోంచి తొంగి చూస్తున్న ముఖం. ఆ ముఖానికి ఫ్రెంచ్ కట్టు మీసాలు, ఆ మీసాల కింద నుంచి వెలుగుతున్న తెల్లటి పొగగొట్టమూ దర్శనమిస్తున్నాయి. ఇంకొంచెం దృష్టి సారిస్తే, కుడిచేతిలో తళతళలాడుతున్న కంచు చెంబు నీళ్ళతో నిండుగా వుంది. వెనక పది గజాల దూరంలో క్రపట్టుకు నడుస్తున్న వెట్టివాడున్నాడు.

ఆ ఊరేగింపు అలా దర్పంగా ముందునుంచి కదిలి వెళ్ళిపోయేదాకా వీరయ్యగారు కదల్లేదు, మాట్లాడలేదు.

"ఏరా అలా అయిపోయావు" అని చలమయ్యగారు పలకరించేదాకా వీరయ్యగారు పలకలేదండయ్యా.

"ఏరా కూచిపూడి భాగవతులు ఊళ్ళోకి వచ్చారేమిట్రా! అయినా వాళ్ళు వేషం కట్టరే" అన్నారండయ్యా వీరయ్యగారు.

చలమయ్యగారు నవ్వదాచుకుంటూ, "మా కరణంగారి కొత్తల్లుడ్రా" అన్నారండయ్యా.

# అనామకుడి డైరీ

## తుపాకి

మా నాన్నగారు తరుచు క్యాంపులకి వెళ్ళవలసి రావడం వల్లా, అడవులూ అవీ దాటవలసి వుండడం వల్లా, రక్షణ కోసం, ఒక 1905 మోడల్ వించెస్టరు రైఫిల్ కొన్నారు.

గురజాల స్టేషను ప్రాంతంలో రైలు పట్టాల పక్కన వున్న మైలురాళ్ళకి, చుట్టుపక్కల చెట్లమీద వున్న కాయలకి గురి పెట్టి కొట్టడం నేర్చుకున్నాను.

అయితే తుపాకీని నిజంగా అవసరమయిన సందర్భాలలో పేల్చవలసి వచ్చిన ఘట్టాలు చాలా తక్కువే.

ఒకసారి సకుటుంబంగా ఒంటెద్దు బండెక్కి కారెంపూడి వెళ్తున్నాము. సగం దార్లో కుండపోతగా వర్షం. ముందుకిగాని, వెనక్కి గాని వెళ్ళడానికి వీల్లేనంత వర్షం. ఒంటెద్దు బండిలో అందరం యిరుక్కుపోయాము.

కనీ వినీ ఎరగని యింతవాన రావడానికి కారణం మా పిన్ని కట్టుకున్న గులాబీ పూల పట్టుచీరే నన్న సంగతి ఆవిడే స్వయంగా ఒప్పుకుంది. ఆమె ఎప్పుడు ఆ చీర ముచ్చటపడి కట్టుకున్నా, కుండపోతగా వాన పడాల్సిందేనట! తరవాత్తరవాత ప్రజా సంక్షేమంకోసం ఎటువంటి త్యాగాలు అయినా చేయడానికి సిద్ధమైనదానికి యింతకన్న మంచి ఉదాహరణ ఏం కావాలి?

ఆ రాత్రి అంతా ఆ బయలు మైదానంలోనే. గడపడానికి నిశ్చయమయింది.

బండికి వున్న కిరసనాయిల్ దీపం ఒక్కటే మాకు కాంతి కిరణాల్ని ప్రసరించేది. ఒక రాత్రివేళ, వాన వెలిశాక, ఒక నక్క మాకు అతి దగ్గర్లోకి వచ్చేసింది. మేం ఎంతమందిమి వున్నామో కనిపెట్టడానికి.

దాన్ని గురి చూసి తుపాకితో కొట్టడం జరిగింది. అది చచ్చిందో లేదో తెలియదు కాని, దాని అరుపులు మటుకు తరువాత వినబడలేదు.

ఇంకోసారి, మా నాన్నగారు కాంపుకి వెళ్ళగా, మా యింటికి కొంత దూరంలో వున్న జడ్జిగారి యింటి ముందు జవానులు వగైరాలు మా యింటివేపు చూపించి మాట్లాడుకోవడం మాపిన్ని గమనించింది.

ఇంట్లో వున్న పెద్ద మగదిక్కు (ఎనిమిదేళ్ళయితేనేంగాక!) నేనే గాబట్టి కుటుంబ స్త్రీల గౌరవ మర్యాదలు కాపాడ్డం భారతీయ పౌరుడిగా నా ధర్మం కాబట్టి వెంటనే ఆవేశంతో ఒక తూటా వదిలాను.

అది గురి సరిగ్గా కుదరకపోవడంవల్లనో, తుపాకి అదరడంవల్ల గురి తప్పడంవల్లనో మరి ఆ జవానుల జీవిత రేఖలు గట్టిగా వున్నందువల్లనో, ఎవరికీ దెబ్బ దగల్లేదు.

అయితే మా నాన్నగారు తిరిగివచ్చాక మనుషులమీదకి తుపాకీ గురి పెట్టకూడదని తెలిసింది.

అటువంటి నా తుపాకీ, ఒకానొక ఆప్త మిత్రుడి ద్రోహ చింతనా, వెన్నుపోటు బుద్ధి వలన, అన్యాయంగా అన్యాక్రాంతమైపోయింది.

అదెల్లాగంటే, యీ ముసలి తుపాకీ బదులు, ఒక వయసు రివాల్వరు వుంటే బాగుంటుంది గురూగారూ? అని సదరు ఆప్తుడు సలహా యిచ్చాడు. సరే యిదీ బాగానే వుందని, రివాల్వరు లైసెన్సు తీసుకున్నాను.

మీకు రివాల్వర్ ఎల్లానూ వస్తోంది

"అయితే."

"అతగాడు మైన్నపట్నంలో బి.ఏ. చదివాడు. పండక్కొచ్చాడు. కొత్తల్లుడు గదా."

"అయితే"

"అయితే ఏమిట్రా. నీ తల కాయ. కరణంగారి అల్లుడు. పైగా బి.ఏ. చదివాడు."

"నే నిరవయ్యేళ్ళక్రితం చదివాను. నేను కరణంగారి అల్లుణ్ణికాను."

"ఓహో! అయితే ఈ వేషంతో ఇతగాడెక్కడికి బయల్దేరినట్లు"

"కాలవ గట్టుకి".

అంతటి వీరయ్యగారికి తేరుకోవడానికి కొన్ని నిమిషాలు పట్టిందండయ్యా. తేరుకుని. 'ఛ!' అన్నారండయ్యా.

"ఛ లేదు. ఛీ లేదు. నీకెందుకురా.... చుట్టపు చూపుగా వచ్చేపోయే వాడితో" అన్నారండయ్యా. వీరయ్యగారి సంగతెరిసిన చలమయ్యగారు.

"అవునే. నా కెందుకూ" అన్నారండయ్యా వీరయ్యగారు నాలుకవిరుస్తూ.

ఆ తరువాత దంత ధావనం కానిచ్చి. అరుగుమీదే బాసీపట్టువేసి కూర్చుండిపోయారండయ్యా వీరయ్యగారు. స్నేహితుడి సంగతి తెలిసిన చలమయ్యగారు కూడా కూర్చుండిపోయారండయ్యా గొడవ జరగకుండా చూసేందుకు.

అరగంట తరవాత ఇందాకటి ఊరేగింపు వెనక్కి తిరిగొచ్చిందండయ్యా. ఖాళీ చెంబుతో.

అలా వస్తున్న ఊరేగింపుని పలకరించారండయ్యా వీరయ్యగారు.

"బాబూ, తమరెవరు?"

"కరణంగారి అల్లుడిగారండి" అన్నాడు వెట్టివాడు కలగజేసుకుని. దూరంగా నిలబడి.

"అలాగా తమరి పేరు సెలవిచ్చారు కాదు."

"ఎమ్ వి.పాయ్" సదరు సూటు. బూటు శాల్తీ జవాబిచ్చిందండయ్యా.

"అంటే బాబూ."

"మాచిరాజు వెంకటప్పయ్యని. పెద్ద వాళ్ళు పెట్టారనుకోండి. దొరలు నన్ను 'మిష్టర్ పాయ్' అని పిలుస్తారు" అన్నాడు సదరు పాయ్ కొంచెం తలెగరేసి.

"ఆహా! బావుంది బాబూ. తమరేం చదూకున్నారో?"

"మెడ్రాస్ యూనివర్శిటీలో. అంటే చెన్నపట్నం విశ్వవిద్యాలయంలో బి. ఏ. మాథ్స్ చదివాన్లెండి"

"అబ్బో! చివరేదో అన్నావు. అదేం చదువు బాబు?"

"సారీ. బి.ఏ. మాథ్స్ అంటే లెక్కల్లో పెద్ద చదువులెండి."

"అబ్బా! అయితే తమరికి లెక్కలు బాగా వచ్చునన్నమాట. చాలా సంతోషం. ఒక చిన్న లెక్కడుగుతాను చెబుతారేమిటి?" అన్నారండయ్యా వీరయ్యగారు. చలమయ్యగారి గిల్లుని లక్ష్యపెట్టకుండా. వెట్టివాడు ఎవరూ చూడకుండా తల మెల్లిగా కొట్టుకున్నాడండయ్యా.

"అడగండి" అన్నారండయ్య సదరు పాయ్‌గారు.

"98×96 ఎంతో చెప్పగలరేమిటి తమరు." అన్నారండయ్యా వీరయ్యగారు వినయంగా.

పాయ్‌గారు కొంచెం చికాగ్గా చూసారండయ్యా. చూసి "కాయితం కలం తెప్పించండి" అన్నారండయ్యా.

"అవెందుకు బాబూ! తమరికి ఎక్కాలు రావా" అన్నారండయ్యా వీరయ్యగారు ఆశ్చర్యాన్ని ఒలకబోస్తూ.

"మీ కొచ్చా" అని కొంచెం దూకుడుగానే అడిగారండయ్యా పాయ్‌గారు.

"ఏదో వానాకాలం చదువులెండి. ఒకటి నుంచి. వెయ్యిలోగా మీ యిష్టమొచ్చిన సంఖ్య అడగండి" అన్నారండయ్యా వీరయ్యగారు.

"432×572 ఎంత" అని ధాటీగా అడిగారండయ్యా పాయ్‌గారు.

"247104" అని తపీమని చెప్పారండయ్యా వీరయ్యగారు. "జవాబు సరిగానే వుందా బాబూ" అని కూడా అడిగారండయ్యా.

పాయ్‌గారు దిక్కులు చూస్తోంటే. "ఒరేయ్. కాగితం కలం ఇవ్వరా జవాబు సరిగా వుందో లేదో చూసుకుంటారు." అని చలమయ్యగారితో అన్నారండయ్యా వీరయ్యగారు.

వెట్టివాడు తలమీంచి తీసిన పాగాని నోట్లో కుక్కేసుకున్నాడండయ్యా.

పాయ్‌గారి మొహం గీసేసిన కందలా గయిందండయ్యా. వుండాలో. వెళ్ళిపోవాలో తెలియని పరిస్థితిలో పడిపోయారండయ్యా.

"మిమ్మల్ని కలుసుకున్నందుకు ఆనందంగా వుంది బాబూ. కరణంగారిని అడిగానని చెప్పండి. నన్ను వీరయ్య అంటారు. తమరేమనుకోనంటే....కాలవ గట్టుకి గూడకట్టుతో వెళ్ళొచ్చండి. పల్లెటూరుకదండి. రొచ్చు. బురద ఎక్కువగా వుంటాయ్." అన్నారండయ్యా వీరయ్యగారు.

పాయ్‌గారండి. ఉడుకుమోత్తనం దాచుకుంటూ, 'హుం' అని గట్టిగా అని గబ గబా నడుచుకుంటూ వెళ్ళిపోయారండయ్యా. వెళ్ళండి. కరణంగారమ్మాయి గారి దగ్గరున్నాండి. 'విలేజ్ మేనర్‌లెస్ పీపుల్. అందుకే నేను విలేజ్‌కి రానన్నాను' అన్నారండయ్యా గట్టిగా. కరణంగారికి వినపడేట్టు.

వెట్టివాడి ద్వారా విషయం తెలుసుకున్న కరణంగారండి. "అమ్మాయ్. పల్లెటూరు గదమ్మా. అల్లుడిగారికి నచ్చచెప్పు. వీరయ్యగారు లెక్కల్లో బి.ఏ. ఫస్టులో పాసని చెప్పు తల్లీ" అన్నారండయ్యా కూతురితో. అల్లుడిగారికి వినపడేట్టు. తన నవ్వు వినిపించకుండా నండయ్యా.

అల్లుడుగారు. సూటు మడిచి పెట్లో పెట్టేశారని చెప్పనక్కర్లేదు గదండయ్యా.

---

గనక. మీ రైఫిల్ నా కిచ్చెయ్యండి. అని మిత్రుడు సవినయంగా అర్థించాడు.

నేను చెప్పిన రేటుకి కొంటాననీ అయితే డబ్బులు మట్టుకు అప్పటికప్పుడు యివ్వలేననీ. తరవాత యిస్తాననీ. హామీ యిచ్చాడు. బజారులో అడిగితే దానికి ఎనిమిది వందలు యివ్వవచ్చని చెప్పారన్నాడు. (అవి అసలు రెండు వేలకి తక్కువ చెయ్యదని. నాకు తెలియదని. అతనికి తెలుసు!)

నేను ఉదారంగా. "సరే. అయిదువందలు యిచ్చెయ్యండి." అంటే సంతోషంగా నా తుపాకీ పట్టుకుపోయాడు.

కాని. యీ నాటికీ ఆ తుపాకీ లేదు. అయిదు వందలూ లేవు.

అడిగిన వాళ్ళతో అది తను మిలట్రీలో వుండగా కొనుక్కున్నానని అబద్ధాలు చెప్పడం వల్లా కనీసం అది నా తుపాకీ అన్నైనా అనకపోవడంవల్లా, నాకు అవమానకరంగా అనిపించింది.

నా తుపాకీ నాకు ఇచ్చెయ్యమంటే అతగాడి జవాబు.

"గురూ! నేను ఒకళ్ళ దగ్గిర నించి తీసుకున్న ఏ వస్తువయినా మళ్ళీ జన్మలో తిరిగి యిచ్చేదిలేదు. అది నా నియమం" అన్నాడు.

అంతటి నియమాలు, నిజాయితీ వున్న పెద్దమనిషిమీద గౌరవంతో, నా ముద్దుల తుపాకీకి, అయిదువందల రూపాయలకి నీళ్ళు వదులుతున్నాను.

మిత్రలాభం కంటే, నా నిజజీవితంలో, బహుళ మిత్రభేదం ఎక్కువసార్లు జరగడంవల్ల ప్రత్యేకమయిన బాధేమీ లేదు.

కాని నియమాలపట్ల అంత మక్కువ వుంటే అటువంటి నిజాయితీపరులతో నియమ భంగం చేయించడం భావ్యంకాదని ఊరుకున్నాను.

—వేమరాజు నరసింహారావు